సామాన్యుడి ఆయుధం

# తెలంగాణ ప్రభ

మంగళవారం, మే 14, 2024

డిజిటల్



తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) : కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని రాజన్న సిరిసిల్ల జిల్లాలో సోమవారం ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. జిల్లాలోని 547 పోలింగ్ కేంద్రాల నుంచి ఎన్నికల అధికారులు, సిబ్బంది ఈవీఎంలను సిరిసిల్ల, వేములవాడలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్లలో అప్పగించారు. ఆయా ఈవీఎం లను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్, సిరిసిల్ల ఏఆర్ఓ పూజారి గౌతమి, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, వేములవాడ ఆర్డీవో, ఏఆర్ఓ రాజేశ్వర్ పరిశీలించారు. కలెక్టర్ అనురాగ్ జయంతి పక్కా ప్రణాళికతో ఎన్నికల నిర్వహణకు సిరిసిల్ల, వేములవాడ ఏఆర్ఓలు పూజారి గౌతమి, రాజేశ్వర్ ఎన్నికల ఏర్పాట్లు చేయించారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చినప్పటి నుంచి సెక్టార్ ఆఫీసర్స్, పీఓలు, ఏపీఓలు, ఓపీఓలు, మైక్రో అబ్జర్వర్సలకు ఎన్నికల సందర్భంగా నిర్వర్తించాల్సిన బాధ్యతలపై పలు మార్లు కలెక్టర్ శిక్షణ ఇప్పించారు. ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్ఎస్టీ బృందాలు, ఎంసీఎంసీ కేంద్రం ఏర్పాటు చేయించి, ఎప్పటికప్పుడు కలెక్టర్ పర్యవేక్షించారు. పోలింగ్ సందర్భంగా ఉదయం నుంచి ఎంసీఎంసీ కేంద్రం, వెబ్ కాస్టింగ్ ను పరిశీలిస్తూ, అధికారులకు పలు సూచనలు చేశారు.

3 లో..

# ప్రశాంతంగా పోలింగ్

## రాజన్న సిరిసిల్ల కలెక్టర్ అనురాగ్ జయంతి





2 లో..

# బ్యాలెట్ బాక్సుల్లో అభ్యర్థుల భవితవ్యం

- సిరిసిల్ల, వేములవాడ
- నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రశాంతం
- అత్యధికం 73. 63. హుస్నాబాద్
- అత్యల్పం. కరీంనగర్ 55 82
- కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గంలో 61. 16శాతం పోలింగ్

# బ్యాలెట్ బాక్సుల్లో అభ్యర్థుల భవితవ్యం

- సిరిసిల్ల, వేములవాడ
- నియోజకవర్గల్లో పోలింగ్ ప్రశాంతం
- అత్యధికం 73. 63. హుస్నాబాద్
- అత్యల్పం. కరీంనగర్ 55 82
- కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గంలో 61. 16శాతం పోలింగ్



**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల బ్యూరో) :** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గ పరిదిలో అధికారులు 547 పోలి కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేశారు. సిరిసిల్ల నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. వేములవాడ నియోజకవర్గంలోని చందుర్తి మండలం కట్ట లింగంపేటలో 11 గంటల ప్రాంతంలో ఈవీఎంలు మొరాయించాయి. అధికారులు స్పందించడంతో తిరిగి పోలింగ్ ప్రారంభమైంది. ఈ సంఘటన మినహా సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గంలో పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని చెప్పవచ్చు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పోలింగ్ ముగిసేసరికి ఓటింగ్ శాతం 67. 67 శాతంగా నమోదు అయినట్లు అధికారులు తెలిపారు. నియోజకవర్గాల వారీగా చూసుకుంటే సిరిసిల్ల 69. 58. వేములవాడ 71.26, మానకొండూర్ 71.11, కరీంనగర్ 58. 82, హుజురాబాద్ 68.67, హుస్నాబాద్ 73. 63, చొప్పదండి 70. 13 శాతంగా ఓటింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. అభ్యర్థుల భవితవ్యం బ్యాలెట్ బాక్స్ లో భద్రంగా ఉంది. సిరిసిల్ల నియోజకవర్గ పరిధిలో అప్పుడే పార్టీల అభ్యర్థులు గెలుపు ఓటమిలపై ప్రజలు లెక్కలు వేస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. అదృష్టం ఎవరిని వరిస్తుందో ఫలితాల విలువడే వరకు వేచి చూడాల్సిందే. ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు పోలింగ్ కేంద్రాల వద్ద భారీ భద్రత నిర్వహించారు. కరీంనగర్ పట్టణ ఓటర్లు ఆసక్తి చూపకపోవడం త్రిముఖ పోటీలో అభ్యర్థుల గెలుపు ఓటములపై ప్రభావం చూపే అవకాశం ఉందన్న చర్చ నడుస్తుంది.





## తిరస్కరణ ఓటు హక్కును వినియోగించుకున్న సుంకర నరేష్

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** హైకోర్టు న్యాయవాది సుంకర నరేష్ తిరస్కరణ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సోమవారం కమలానగర్ లోని శ్రీ చైతన్య జూనియర్ కాలేజీ లోని పోలింగ్ స్టేషన్ లో రూల్ 49 (O) ఎన్నికల నియమావళి 1961 ప్రకారం తిరస్కరణ ఓటు హక్కును ఆయన వినియోగించుకున్నారు. ఇందు కోసం పోలింగ్ బూత్‌లోని ప్రిసైడింగ్ అధికారి వద్ద 17–ఎ ఫారం తీసుకుని ఎన్నికల్లో నిలబడ్డ అభ్యర్థులందరిని తిరస్కరిస్తున్నానని పేర్కొంటూ సంతకం పెట్టి సదరు బూత్ ఎన్నికల అధికారికి ఆ పత్రం అందచేసారు. ఎన్నికలప్పుడు యువత బయటికి వచ్చి వోట్ వేయకపోవడం చేత, మద్యం, ధనం, విలువైన బహుమతులతో ఓటర్లని ప్రలోభ పెడుతున్నారని ఆయన పేర్కొన్నారు. కఠినమైన చర్యలు తీసుకోవలసిన ఎన్నికల సంఘం మొద్దు నిద్ర పోతు ఎదో ఒక పార్టీకి కొమ్ము కాస్తుందని ఆయన ఆరోపించారు. గత సంవత్సరం తెలంగాణ రాష్ట్రంలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసిన సందర్భంగా ఇవన్నీ ప్రత్యక్షంగా చూశానని అన్నారు. చట్టంలో ఉన్న ఇటువంటి అవకాశాన్ని సమాజం దృష్టికి తీసుకురావడం వలన ఎన్నికల ప్రక్రియలో కొంతైన మార్పు వస్తుందని భావించి ఈ ప్రయత్నం చేసినట్లు తెలిపారు. ఈ పద్దతిలో నోటాకి కూడ ఓటు వేయకుండా, ఓటింగ్ విధానానికి దూరంగా ఉండటమని అర్థమన్నారు. కాబట్టి ఓటరు బహిర్గతంగా తన అభిప్రాయాన్ని తెలియజేయవచ్చునన్నారు. కానీ నోటాకి ఓటు వేసిన వారు ఆలా తెలపడం చట్ట విరుద్ధమన్నారు.




## ఓటేసిన శంభీపూర్ రాజు

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** దుండిగల్ మున్సిపాలిటీ, శంభిపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఓటు హక్కు వినియోగించుకున్నా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు శంభీపూర్ రాజు. ఈ సందర్భంగా శంభీపూరు రాజు మాట్లాడుతూ మన దేశ రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజలందరూ ఏకమై ప్రజాస్వామ్య విలువలను కాపాడే విధంగా ప్రతి ఓటర్ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సూచించారు.



## శభాష్ పోలీస్ : సీఐ

**తెలంగాణ ప్రభ (ఎల్లారెడ్డిపేట) :** ఎల్లారెడ్డి పేట మండలంలో ఎంపీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఎన్నికలకు ముందే జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ ,ఎస్.ఐ రమాకాంత్ అన్నీ రాజకీయ పార్టీల నాయకులకు సమావేశం నిర్వహించి ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి సహకరించాలని అన్ని రాజకీయ పార్టీల నాయకులకు అవగాహన కల్పించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రశాంతంగా జరగడానికి సహకరించడం తో పోలీస్ లు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించామని సంతృప్తి వ్యక్తం చేశారు.

## ఓటు వేయడానికి వచ్చి వృద్ధురాలు మృతి

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** పోతంగల్ మండల కేంద్రంలోని ఓటు వేయటానికి వచ్చిన వృద్ధురాలు గంధం గిరిమవ్వ 21వ బూత్ లో ఆవరణలో స్పృహ తప్పిపడిపోయి అక్కడికి అక్కడే ఆమె మృతి చెందింది అని వారి కుటుంబ సభ్యులు తెలిపారు.

## అంత్యక్రియలకు ఆర్థికసాయం

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** పోతంగల్ మండల కేంద్రంలోని శ్రీగంధం గిరిమవ్వ మరణించడంతో వారి కుటుంబ సభ్యులకు అంత్యక్రియల కోసం ఉమ్మడి మండలాల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ మా ణిక్యప్ప పార్టీ కార్యకర్తలతో కలిసి జెడ్పిటిసి శం కర్ పటేల్ రూ.5వేలు ఆర్థిక సాయం వారి కుటుం బ సభ్యులకు అందజేశారు. ఆయన వెంట మాణిక్యప్ప, వర్ని శంకర్, గంట్ల విట్టల్ రమేష్, తదితరులు ఉన్నారు.

## ఓటేసిన తారాచంద్రారెడ్డి

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మల్కాజ్గిరి పార్లమెంట్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలో సిద్ధార్థ హై స్కూల్ పోలింగ్ బూత్ నెంబర్ 493 లో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

## కేంద్రాలను పరిశీలించిన రాగిడి

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికలను సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని చింతల్ డివిజన్,సుభాష్ నగర్ డివిజన్, కుత్బుల్లాపూర్ డివిజన్, జీడిమెట్ల డివిజన్ పరిధిలోని పోలింగ్ సెంటర్లను ఎంపీ అభ్య ర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్య ర్థి రాగిణి లక్ష్మారెడ్డి పోలింగ్ సెంటర్లలో ఓటర్లకు అందుతున్న వసతులను, పోలింగ్ నిర్వహణను తెలుసుకోగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద పోలింగ్ సెంటర్ వెలుపల నాయకులు, కార్యకర్తలతో ఎన్నిక ల నిర్వహణ తీరుపై చర్చించారు.

## ప్రశాంతంగా పోలింగ్

**తెలంగాణ ప్రభ నర్సాపూర్ :** నియోజకవర్గంలోని పలు మండలాలలో గ్రామాలలో మెదక్ పార్లమెంట్ ఎన్నికలు పోలింగ్ ప్రశాంతంగా ముగిసాయి ఈ సందర్భంగా సిఐడి డిఎస్పి భాస్కర్ రెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధీర్ కుమార్ హత్నూర ఎస్సై సుభాష్ మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గంలోని ఏ అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఓటర్స్ వారి ఓటు హక్కును నిర్ణయించుకున్నారు. పోలింగ్ ప్రశాంతంగా జరగడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి వారు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రశాంతంగా పోలింగ్















# చందాల కేశవదాసు మొదటి తెలుగు సినిమా పాటల రచయిత

## నేడు తెలంగాణ నాటక సినిమా రంగ పితామహుడు చందాల కేశవదాసు వర్ధంతి సందర్భంగా

కలం యోధుడు, కవి దివిజుడు, కేశవ దాస్ తెలుగు సాహితి నవలలు కథలు కవితలు నాటకాలు, ప్రబంధాలు, గద్యాలు, పద్యాలు, ఎన్నో రకాల సాహితీ రచనలు చేసిన మహనీయుడు. ఈ రచనలలో ఒక ప్రత్యేకత ఉంది, తెలుగు భాషకు ఒక అమూల్యమైనిది. తన రచనలలో భక్తి, నీతి, తత్వాలను, చక్కగా ప్రతిబింబించాడు.చందాల కేశవ దాసు (1876–1956) తెలుగు సాహిత్యంలో ఒక ప్రముఖ వ్యక్తి. ఆయన తొలి తెలుగు నాటక రచయిత, తొలి సినీ గీత రచయిత, కవి, నటుడు, గాయకుడు, హరికథా కళాకారుడు, అష్టావధాని, శతావధానిగా గుర్తింపు పొందారు. తెలుగు నాటక, సినిమా రంగాలకు ఆయన చేసిన సేవలకు ఆయనను "తెలుగు నాటక, సినిమా పితామహుడు" అని పిలుస్తారు.జననం: 20 జూన్ 1876, కూసుమంచి మండలం, జక్కేపల్లి గ్రామంలో, ఖమ్మం జిల్లా ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో జన్మించారు.

**నాటకాలు:**

కనకతార, సత్యహరిశ్చంద్ర, విక్రమార్క విజయం.సినిమా పాటలు భక్త ప్రహ్లాద (1931), సత్యహరిశ్చంద్ర (1932) ఇతర రచనలు: కథలు, పద్యాలు, హరికథలు. చందాల కేశవ దాసు 15 నాటకాలను రచించారు. వీటిలో "కనకతార" (1906) మొదటి తెలుగు నాటకంగా పరిగణించబడుతుంది. ఈ నాటకం భారతీయ నాటక సంప్రదాయాలను అనుసరిస్తూనే, సామాజిక సందేశాన్ని కూడా అందించింది. ఆయన రచించిన ఇతర ప్రముఖ నాటకాల్లో సత్యహరిశ్చంద్ర, విక్రమార్క విజయం ఉన్నాయి. హరికథ కళ కేశవదాస్ తెలంగాణ హరికథ పితామహుడు



గాంచారు. హరిచంద్ర కృష్ణ లీలలు ఇవ్వ లీలలు వంటి ప్రసిద్ధి హరికథలను రచించి గానం చేశారు. కేశవదాస్ తెలుగు సినిమా మొదటి పాటల రచయితగా పరిగణించబడతారు భక్త శిరోమణి శ్రీహరి కరుణాచారి రారా దేవా వంటి ప్రసిద్ధ పాటలు రచించారు. 1931 మార్చి 15న దేశంలో తొలిసారిగా ఆలం ఆరం అనే మాటలతో కూడిన సినిమా వచ్చింది. ఇది తొలి భారతీయ టాకీ అదే ఏడాది తెలుగులో కూడా టాకీ చిత్రం తీయాలి అనుకుని, భక్త ప్రహల్లాద చిత్రం ప్రారంభించారు ఈ చిత్రంలో పాటలు రాయటానికి మన చందాల కేశవదాస్ ను ఆహ్వానించారు. చందాల కేశవ దాసు తెలుగు సినిమా పరిశ్రమకు మొదటి పాటల రచయిత. 1931లో విడుదలైన "భక్త ప్రహ్లాద" చిత్రంలో ఆయన రాసిన పాటలు చాలా ప్రాచుర్యం పొందాయి. ఆయన రాసిన పాటలలో భలే మంచి చౌక బేరము పోయినం దొరకదు అనే పాట చాలా ప్రాచుర్యం పొందింది. ఆ తరువాత "సత్యహరిశ్చంద్ర" (1932) చిత్రానికి కూడా పాటలు రాశారు. చందాల కేశవ దాసు కథలు, పద్యాలు, హరికథలు కూడా రచించారు. 1933– 1935 సంవత్సరాలలో తిరువూరు ప్రాంతంలో స్వతంత్ర ఉద్యమంలో బలంగా పాల్గొని దేశభక్తి పాటలను రచించి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారు. 1947 భారతదేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత, 1947 నుండి 48 వరకు జరిగిన హైదరాబాదు స్వతంత్ర పోరాట ఉద్యమంలో కీలక పాత్ర వహించారు. ఆనాటి కాలంలో ఈయన నివసిస్తున్న ఇంటిపై రజాకార్లు దాడి చేసి అతని ఆస్తి మొత్తాన్ని ధ్వంసం చేశారు. చివరకు అతను రచించిన ప్రముఖ రచనలు సైతం కాల్చివేశారు. ఆ తరువాత తన నివాసాన్ని హైదరాబాదుకు మార్చుకున్నారు. చందాల కేశవదాస్ రచనలలో భక్తి, నీతి, సామాజిక సందేశాలు ఎక్కువగా కనిపిస్తాయి.

చందాల కేశవ దాసు తెలుగు నాటక, సినిమా రంగాలపై తీవ్ర ప్రభావం చూపించారు. ఆయన రచించిన నాటకాలు, సినిమా పాటలు తెలుగు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఆయన తెలుగు నాటక, సినిమా రంగాల అభివృద్ధికి చందాల కేశవ దాసు తెలుగు సాహిత్యంలో ఒక ప్రముఖ వ్యక్తి. ఆయన తొలి తెలుగు నాటక రచయిత, తొలి సినీ గీత రచయిత, కవి, నటుడు, గాయకుడు, హరికథా కళాకారుడు, ఈయన రచనలు ప్రదర్శనలు తెలుగు ప్రజలను విశేషంగా కట్టుకున్నాయి. మైలవరం కంపెనీ వారి బాల భారతీయ సమాజం పక్షాన నాటక ప్రదర్శనలు చేశారు జగ్గయ్యపేట విజయవాడ గుంటూరు తెనాలి ప్రాంతాలను తిరిగి వివిధ నాటకాలను ప్రదర్శించారు. కేశవ దాస్ రచనలలో" కేశవ శతకం"కనకతార, బలి బంధనాలు, మోతిలాల్ స్మృతి పద్యాలు, జోల పాటలు, గాంధీ ప్రశంసాగీతం ప్రముఖ రచనలు. కేశవ దాస్ తర్వాత వచ్చిన ఎన్నో తరాలు రచయితలు నటులు ఆయనను స్ఫూర్తిగా స్వీకరించారు. నాటక రచన నటన గానం హరికథలు చెప్పటం వంటి అనేక రంగాల్లో రాణించిన కేశవ దాసు 1956 మే 14న తుదిశ్వాస విడిచారు.



కవి, సాహితీ విశ్లేషకులు
పూసపాటి వేదాద్రి
99121 97694